మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

ఆదివారం 30- 03 - 2025

4 పేజీలు

పవన్ కళ్యాణ్ పనితీరుపై ప్రజల ప్రశంసలు

గొల్లప్రోలు మనం న్యూస్. పిఠాపురంనియోజకవర్గంశాసనసభ్య డు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ ప్రజల కు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నిరంతరం నియోజకవర్గఅభివృద్ధికి ప్రజాసమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా పనిచేస్తున్నారని నియోజకవ ర్గ ప్రజలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పనితీరుపై ప్రశంసలు కురిపిస్తున్నారు అలాగే పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జిగా నియమితులైన మర్రెడ్డి శ్రీనివాసరావు ప్రజలకు విధేయుడిగా జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాలను తూచా తప్పకుండా అమలుపరుస్తున్నారని గొల్లప్రోలు మండలంలో పేద బడుగు బలహీన వర్గాల మహిళల నుండి గట్టిగా వినిపిస్తున్న మాటకూటమిప్రభుత్వంలో భాగంగా టిడిపి కార్యకర్తలను కలుపుకుంటూ కార్యక్రమాలు చేపడుతున్నట్లు నియోజకవర్గంలో సీనియర్ తెలుగుదేశం కమలం పార్టీ కార్యకర్తలు సైతం పవన్ కళ్యాణ్ పనితీరుపై హర్షం వ్యక్తం పుచ్చుకున్నారు మర్రెడ్డి శ్రీనివాస్ పిఠాపురం ఇంచార్జ్ అన్ని వర్గాల ప్రజలకు ఆయన వద్ద ప్రాధాన్యత కల్పిస్తూ ఆత్మీయంగా పలకరించి ప్రజలకు కావలసిన పనులు పూర్తి చేస్తున్నారని పిఠాపురం ప్రజలు ఇంచార్జ్ మర్రెడ్డి కొనియాడుతున్నారు పిఠాపురంలో నాలుగు దశాబ్దాల పాటు టిడిపి జనసేన బిజెపి పార్టీల అనుబంధం కొనసాగుతుందని పిఠాపురం ప్రజలు జనసేన పార్టీ అమలపరుస్తున్న అభివృద్ధి పనులపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పవన్ కళ్యాణ్ విజయానికి సహకరించడ పిఠాపురంప్రజలుఅదృష్టంగా భావిస్తున్నా రు. వీరిలో సీనియర్ జనసేన పార్టీ నాయకుడు పిల్లా శివకుమార్ కురుమల రాంబాబు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు బస్సా చిట్టిబాబు మామిడాల సూరిబాబు పర్ల రాజా వీరవరెడ్డి చక్రి పవన్ కళ్యాణ్ మిత్రమండలి సభ్యులు బస్సా ఖాన్ బాబు బుడం కాయల దొరబాబు మొగలి రాజేష్ నాయుడు తదితర నాయకులు ఉన్నారు.

రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

- ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ గొప్ప ప్రారంభం కావాలని భగవంతున్ని వేడుకున్న మంత్రి దుర్గేష్
- తెలుగు వాళ్లు తొలి పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు

నిడదవోలు మార్చి 29 మనం న్యూస్ రాష్ట్ర ప్రజలందరికీ విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు మంత్రి కందుల దుర్గేష్. తెలుగువారికి ఉగాది పండుగ కొత్త సంవత్సరానికి నాంది పలికే రోజు అన్నారు.ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ గొప్ప ప్రారంభం కావాలని భగవంతున్ని ప్రార్థించానని తెలిపారు. ఈ సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో భగవంతుడు శ్రేయస్సును, అమితమైన సంతోషాన్ని, అష్టైశ్వర్యాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకున్నాను అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు.

ఎన్డీఏ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం

రాష్ట్ర బడ్జెట్ లోటు ఉన్నను డబుల్ ఇంజన్ సర్కారులో అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదు.

రెండు చిన్న గ్రామాల్లో రైతులకు ఉపయోగపడే రూ 76 లక్షలు రూపాయలతో గ్రావెల్ రోడ్ల పనులకు శ్రీకారం.

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ...

పాలకొల్లు, మార్చి 29,మనం ప్రతినిధి :గత ప్రభుత్వంలో రైతుకు ఉపయోగపడే ఒక గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేయలేక పోయారని,తెలుగు దేశం హయాంలో వేసిన రోడ్లు తర్వాత మన ప్రజా ప్రభుత్వం మరల వేసుకుంటున్నామని మంత్రి రామానాయుడు అన్నారు.శనివారం పాలకొల్లు మండలం రూ 76 లక్షల రూపాయలతో భగ్గేశ్వరం గ్రామంలో బ్రిడ్జి వద్ద రెండు గ్రావెల్ రహదారులకు,లంకల కోడేరు గ్రామంలో వెలివెల బ్రిడ్జి వద్ద రెండు గ్రావెల్ రహదారులకు నిర్మాణాలకు శంఖు స్థాపనలు, శిలాఫలకాలను మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని, లాభసాటి వ్యవసాయాన్ని అందించి రైతన్నలను ఆర్థికంగా ఎదగాలన్నదే మా ఆలోచన అన్నారు.రాష్ట్రం రూ 14 లక్షల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నను అసలు వడ్డీ కడుతూ ప్రజలపై భారం లేకుండా అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా పాలన చేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వంలో వ్యవసాయ శాఖను మూత వేశారని, రైతు భరోసా కేంద్రాలను భక్షక కేంద్రాలుగా మారాయని అన్నారు.రైతులు తమ పండించిన పంటను రైసు మిల్లర్లకు తోలుకొని రోజుల తరబడి ఎదురుచూసి ఆకలితో అలమటించే వారని అన్నారు.గత ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడే ఒక గ్రావెల్ రోడ్డును కూడా నిర్మించ లేకపోయారని,2014 :19 హయాంలో ఏర్పాటుచేసిన గ్రావెల్ రోడ్డు తరువాత మరల ఇప్పుడే నిర్మాణాలు చేస్తున్నామని అన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో పండించిన పంటకు రైతులు తమకు నచ్చిన రైసు మిల్లుకు తోలుకునే స్వేచ్ఛను ఇచ్చి గిట్టుబాటు ధరను కల్పించి 48 గంటల్లో సొమ్ములను రైతులు ఖాతాలో జమ చేశామన్నారు. మా హయాంలో ఒక హెక్టారుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 20 వేల రూపాయలు ఉంటే గత ప్రభుత్వం రూ 16 వేలకు రూపాయలకు తగ్గించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక హెక్టరుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 25 వేల రూపాయలకు పెంచామన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు బకాయిలు పెట్టిన రూ 1650 కోట్ల రూపాయలను, ప్రజా ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఆధునిక యంత్రాలు ఒకటి కూడా అందించలేక పోయారని కనీసం బరకంముక్క కూడా ఇవ్వలేకపోయారన్నారు. పాలకొల్లు నియోజకవర్గం రైతులకు ఉపయోగపడే 96 గ్రావెల్ రోడ్డులు మంజూరు చేసామని, నిర్మాణాలను పూర్తి చేసి రైతులకు వాడుకలోకి తెస్తామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని వీరికి తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,యంపిడివో యన్.యన్.ఉమామహేశ్వర రావు,డిఇలు సి.హెచ్. సత్యనారాయణ,సి.హెచ్. వెంకటనారాయణ,పి.శ్రీనివాస రావు,ఈవోపిఆర్డి టి.మూర్తి బాబు,గ్రామ సర్పంచి లు చొప్పుల రజని,కందుల వెంకటేశ్వర రావు, గ్రామ కార్యదర్సులు కానూరి రాజేష్ కుమార్, యాళ్ల సతీష్, పీ శంకర్ మఠం నాయకులు చొప్పుల కుటుంబ రావు , నీళ్ళ వీరభద్రరావు,కుక్కల సత్యనారాయణ,అ%శీ%దే లింగయ్య,పెచ్చెట్టి నాని, కుక్కల శ్రీను, దొంగ గణపతి, ,సరేళ్ల ఓంకారం, పెనుమత్స సత్యనారాయణ రాజు,గొట్టు ముక్కల సూర్య నారాయణ రాజు,ఇంటి శ్రీరాముడు,జక్కం శెట్టి సత్యనారాయణ, దేవరకోటి రాజు, కుక్కల సత్యనారాయణ, పులఖండ వీరరాఘవులు,కోడి విజయ భాస్కర్,పాముల రజినీ కుమార్,రాయి ప్రసాదు,అందే కోటి వీరభద్రం,పి శ్రీనివాసరాజు,నీలం నారాయణమూర్తి,తదితరు నాయకులు పాల్గొన్నారు.

చిత్రమైన వాతావరణంతో వచ్చింది చైత్రం.

వరాలు కురిపించాలి ఈ నవ వసంతం.
తెలుగు నేల మీద తేనెలొలకు అమృతం.
తిని ఆనందించాలి షడ్రుచుల సమ్మేళనం.
విశ్వావసు నామంతో కలగాలి విశ్వానికి జయం.
వసుధ కలిగించాలి ఈ సంవత్సరం అభయం.
నేడు తొలి వసంత వేళయని కూసింది కోయిల గానం.
లేత ఆకుపచ్చ రంగులతో మురిసింది ప్రకృతి ప్రాణం.
ఓ విశ్వావసు నామమా..! మాకు విజయమ్ములందించి..
అంతర్గత శత్రువులైన అరిషడ్వర్గములను అణిచి..
మనోబలాన్ని ఇచ్చి మనసుకు మనోధైర్యం కలిగించి..
సుఖసంపదలిచ్చి సంతోషాలను రెట్టింపు చేసి..
మానవుల మనసుల్లో మతోన్మాదాన్ని తుంచి వేసి..
జనరంజకంగా జీవించేలా మమ్ములను ఆశీర్వదించి..
అడుగంటిన ఆశలు చిగురించేలా ఆనందాన్ని వెలిగించి..
కొత్త ఊహలకు ఊపిరినిచ్చేలా ఉషస్సును సంధించుమా..!
ఈ విశ్వావసు నామ సంవత్సరం అందరికీ మంచి జరిగేలా చూడాలని కోరుకుంటూ..,
మీ..! పురాణపండ భాస్కర శ్రీనివాస్.
(ఎం .ఏ టీ .పి .టీ)

కాకరపర్రు., తూర్పుగోదావరి జిల్లా.

చరవాణి : 9908949429

బండారులంక లో మహాజన సభ

అమలాపురం మార్చి 29 మనం ప్రతినిధి శ్రీ కోనసీమ దేవాంగ సంక్షేమ సంఘం మహాజన సభ బండారులంక లో సంఘ అధ్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అధ్యక్షత న జరిగింది. దేవాంగ విద్యార్థినీ విద్యార్థుల కు ప్రతీ ఏటా ఇచ్చే ఉపకార వేతనాలు అందించటానికి తీసుకోబోయే చర్యలు,సంఘ స్వర్ణోత్సవ వేడుకలు గురించి చర్చించారు. అనంతరం ఇటీవల రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘానికి అధ్యక్షుడు గా ఎన్నికైన వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ,అలాగే రాష్ట్ర సంఘంలో వివిధ పదవులకు ఎంపికైన కామిశెట్టి సూరన్న, పిచ్చిక శ్యామ్, బళ్ల వెంకటేశ్వర రావు,మాడా రాము తదితరులను వివిధ గ్రామ దేవాంగ సంఘ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పుత్సల వరదరాజు, చింతా వీరభద్రేశ్వర రావు, జానా బాబ్జి, దైవపు నందయ్య, పిచ్చిక పొలిశెట్టి, ఎక్కల మదన్ మోహన్, గుంటు పాండురంగారావు,కాశిన గౌరీ మల్లిఖార్జున రావు, కుందెం వంశీ, కారుపర్తి గిరిజాపతి, మావూరి సాంబ,ములికి విఘ్నేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు. సంఘ స్వర్ణోత్సవ వేడుకలు

ఆంధ్ర నాటక కళాపరిషత్ జీవిత సాఫల్య సాధన పురస్కారం అందుకొన్న విక్టరి వెంకటరెడ్డి

హైదరాబాద్ లో ఘన సత్కారం అందుకున్న వెంకటరెడ్డి

రావులపాలెం మార్చి 29 మనం న్యూస్. రావులపాలెంకు చెందిన మాజీ సర్పంచ్, విక్టరి సంస్థల అధినేత, సి.ఆర్.సి రూపశిల్పి గొలుగూరి వెంకటరెడ్డిని (విక్టరివెంకటరెడ్డి) ని ఆంధ్ర నాటక కళాపరిషత్ జీవిత సాఫల్య సాధన పురస్కారం వరించింది. దీంతో ఆయనను హైదరాబాద్ లో ఘనంగా సత్కరించారు. కమ్మ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు ఆంధ్ర నాటక కళాపరిషత్ 96వ వార్షిక నాటకోత్సవాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విక్టరి వెంకటరెడ్డి ని ప్రత్యేకంగా ఆహ్వానించి పురస్కారాన్ని అందచేసి ఘనంగా సత్కరించారు. విక్టరి వెంకటరెడ్డి సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు సి.ఆర్.సి నాటక కళాపరిషత్ ద్వారా నాటక రంగాన్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని, ఆంధ్ర నాటక కళాపరిషత్ పెద్దలు, సినీ ప్రముఖులు ఆయన సేవలను కొనియాడారు.

30 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- మంత్రి దుర్గేష్
- 27 మంది బాధిత లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు అందజేసిన మంత్రి కందుల దుర్గేష్
- ఇప్పటివరకు 59 మంది బాధితులకు రూ. 76 లక్షల విలువైన సీఎఆర్ఎఫ్, ఎల్ వోసీ చెక్కులు అందజేత
- త్వరలోనే మరిన్ని చెక్కులు పంపిణీ చేస్తామని ప్రకటన
- పేద ప్రజల పాలిట కూటమి ప్రభుత్వం ఆపన్న హస్తంగా నిలుస్తుందని తెలిపిన మంత్రి దుర్గేష్

నిడదవోలు మార్చి 29 మనం న్యూస్ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన నిడదవోలు నియోజకవర్గంలోని 27 మంది పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.30 లక్షల విలువైన చెక్కులను మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా అందజేశారు. శనివారం నిడదవోలు పట్టణంలోని తన కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ పలువురు బాధితులకు రూ. 29,50,639 విలువైన చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులను అందుకున్న వారిలో నిడదవోలు పట్టణం ఎన్టీఆర్ కాలనీ, బ్రాహ్మణ వీధీ, బాలాజీ నగర్ కు చెందినవారు, నిడదవోలు మండలంలోని శెట్టి పేట, గోపవరం, సూరావరం, తిమ్మరాజుపాలెం,కంసాలిపాలెం, తాళ్లపాలెం, కోరుమామిడి, సమిస్రగూడెం వారున్నారు. అదే విధంగా ఉండ్రాజవరం మండలంలోని సూర్యారావుపాలెం, చిలకపాడు,వెలగదుర్రు, వడ్లూరు గ్రామం వారున్నారు.

పెరవలి మండలం పెరవలి, ఉసులుమర్రు, ఖండవల్లి, కానూరు, కానూరు అగ్రహారానికి చెందిన పలువురు బాధితులున్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో ఇప్పటి వరకు వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న 59 మంది బాధితులకు రూ. 75,57,086 విలువైన సీఎంఆర్ఎఫ్, ఎల్ వోసీ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే మరో పక్క హార్ట్, కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు.అంతే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన మానవీయ ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధిత లబ్ధిదారులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.త్వరలోనే మరిన్ని చెక్కులు పంపిణీ చేస్తామన్నారు.. ఈ సందర్భంగా బాధిత లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, మంత్రి కందుల దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

జగ్గంపేటలోఘనంగా తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవం.

జగ్గంపేట మార్చి 29: మనంన్యూస్. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జగ్గంపేట నియోజకవర్గంవ్యాప్తంగా ఆనందో ఉత్సాహల మధ్య శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి 43 కేజీల భారీకే కట్ చేశారు. అనంతరం జగ్గంపేట కూడలిలో నూతన పార్టీ స్థూపాన్ని ఏర్పాటు చేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కాకినాడ రోడ్ లోని స్మారక మందిరం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఎన్టీఆర్ 1982 మార్చి 29న ఆవిర్భవించిన టీడీపీ 43 వసంతాలు పూర్తిచేసుకొని శనివారం 44వ ఏట అడుగుపెడుతోంది అని ఈ 43 ఏళ్ల ప్రస్థానంలో అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులోనూ.. అధికారంలో లేనప్పుడు ప్రజల సమస్యలపై వారి పక్షాన నిలబడటంలోనూ ప్రత్యేక ముద్ర వేసుకుంది. ప్రజలకు అవసరమైన మౌళి క సదుపాయాల కల్పన టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పెద్దఎత్తున జరిగింది. కూడు గుడ్డ, నీడ నినాదంతో తెలుగువారి ఆత్మగౌరవం ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీ కే చెందుతుందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టభద్రం, జీనురాంబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, మండపాక అప్పన్న దొర, బోది రెడ్ల సుబ్బారావు పిలా మహేష్, బోండా శ్రీనుబాబు, బోండా రాజేష్, బద్ది సురేష్, కొండ్రోతు శ్రీను, నాండ్ల చిరంజీవి, దేగల సత్తిబాబు, సూతి శ్రీను, కోడూరి రమేష్, సాంబ బత్తుల చంద్రశేఖర్, ఎస్వీ ప్రసాద్, ఎండి కాజా, ఉప్పలపాటి బుల్లి అబ్బులు, ముక్క పాలు బాబు, రిస్ రమణ, కుప్పతాతా రావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం

హనుమాన్ జంక్షన్ : మార్చి 29 మనం న్యూస్ గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామ పార్టీ అధ్యక్షులు లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ నందమూరి తారక రామారావు నిలువెత్తు విగ్రహానికి పూలదండ వేసి నివాలర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కారణ జన్ముడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు, పార్టీపెట్టిన 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి రాజకీయాల్లో వినూత్న వరవడి సృష్టించారని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సురేంద్ర మోహన్ బెనర్జీ నిరుపేద మహిళలకు జాకెట్ క్లాత్ తో ఆర్థికంగా సహకారం అందించారు. 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు గుండపనేని ఉమా వరప్రసాద్,కలపాల శ్రీధర్, అమృతపల్లి సూర్యనారాయణ, లంక అజయ్, సర్పంచ్ పిల్లా అనిత, గండి వెంకట రామారావు,గుండపనేని సుబ్బారావు, నందమూరి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు,కాగా కాకులపాడులో చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు, హనుమాన్ జంక్షన్ లో మండల పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, వీరమాచినేని సత్యప్రసాద్ , వీరమాచినేని బుజ్జి, మేడేపూడి ఆధ్వర్యంలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు,

కాలువల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవ్

భీమవరం మార్చి 29 మనం న్యూస్ :జనవనరులను కాపాడాలని, భావితరాలకు తాగునీరు ఇవ్వాలని, కాలువల్లో చెత్త వేయకూడదని, కాలువలను ప్రక్షాళన చేయాలని ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వరరావు అన్నారు. భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం, కాలువలో చెత్త వేయరాదంటూ రాజులపేటలో ర్యాలీ నిర్వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలు ప్లాస్టిక్ సీసాలు ఇత్యాది వస్తువులు కాలువలలో పడి వేయడం వల్ల చాలా అనర్థామని, కాలువలు ప్రక్షాళన చేయడంలో అందరూ బాధ్యులు కావాలని, కాలువలో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్లాస్టిక్ నిషేధ కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పూర్వం కాలువలు చెరువులు వ్యవసాయానికి తాగు నీటిని ఇతర నీటి అవసరాలకు ఉపయోగకరంగా ఉండేదని, అప్పటి కాలంలో ఈ రోగాలు లేవని అన్నారు. నేడు నీటి కాలుష్యాల వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని, ప్లాస్టిక్ వాడితే జరిమానాలు తప్పవని అన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సాంఘిక శాస్త్రం పరీక్ష ఏప్రిల్ 1కి వాయిదా

ముదినేపల్లి , మార్చ్ 29 మనం న్యూస్ : ఈనెల 31న జరగాల్సిన పదవ తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షను రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటికి వాయిదా వేసినట్లు ఎంఈఓ కే నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమాచారాన్ని ప్రతి పదో తరగతి విద్యార్థిని , విద్యార్థులు వారి తల్లిదండ్రులు గుర్తించాలని సూచించారు.

ముదినేపల్లిలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

ముదినేపల్లి , మార్చ్ 29 మనం న్యూస్ : తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముదినేపల్లి మండలంలో నాయకులు , కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వడాలి గ్రామంలో కైకలూరు నియోజకవర్గం టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహరావు , ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ , పెదపాలపర్రులో పార్టీ మండల కన్వీనర్ చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి , అల్లూరులో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు దావు నాగరాజు , శ్రీహరిపురంలో సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు , సింగరాయపాలెంలో మండలపార్టీ కార్యదర్శి బొంగు రవికుమార్ , గురజ , వైవాక పలు గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించి స్వీట్లు పంచారు. నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజయవాడ, మార్చి 29 (మనం ప్రతినిధి) తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ స్థాపించిన దివంగత అన్న ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం ఆయన చేసిన కృషిని ఆ పార్టీ నాయకులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పలువురు పేదలకు చీరలు ఆహార పదార్థాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కామా దేవరాజ్ అల్లాడి మురళి, సురభి బాలు తదితరులు పాల్గొన్నారు.

నవ వసంతం రానే వచ్చింది
లే లేత మావి చిగుళ్ళతో..
కోకిలమ్మ కుహు కుహు రాగాలతో
పులకరించే ప్రకృతి పలకరింపుతో..!
శిశిరానికి వీడ్కోలు పలుకుతూ..
వచ్చేసింది వసంతం..శోభాయమానంగా..!
నక్షత్ర గమనంతో చిత్రమైన
చైత్ర శుద్ధ పాడ్యమి ఆగమనం
సృష్టికి పునాది..
యుగానికి ఆది..
తెలుగువారి ఉగాది..
ఇదే నూతన సంవత్సరాది..!
మధుర అమ్ల లవణాధి
కటు తిక్త కషాయాది షడ్రుచుల
సుఖదుఃఖాల సమ్మేళనమే
మానవ జీవన సారమని
తిథి వార నక్షత్ర యోగ కరణముల
పంచ అంగముల పంచాంగశ్రవణంతో
నిష్కళంక మనస్సులు
సూర్యకాంతి తేజస్సులు
నవోదయ ఉషస్సులు
కోటికాంతుల కొంగొత్త ఆశలతో
తెలుగు లోగిళ్ళలో వెలుగులుపంచే
తొలి తెలుగు వేడుక..
యుగానికి ఆది..యుగాది..!
ఉత్సాహంగా..విశ్వాసంగా విచ్చేసింది
విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది..!
సృష్టికర్త సృష్టించిన విశాల విశ్వంలో
విశ్వాసమే పురోభివృద్ధికి మూలమని
శాంతి సౌఖ్యాలతో విశ్వమంతా వర్ధిల్లాలని..
విశ్వ మానవ శ్రేయస్సుని కాంక్షిద్దాం..!
ఆత్మవిశ్వాసమే ఆలంబనగా సాగుదాం..!!
విశ్వావసు నామ సంవత్సరాన..!
ప్రతినబూనుదాం..ఈ ఉగాది ఆరంభాన..!!

రచన
యం.బాలార్జున సత్యనారాయణ
తెలుగు భాషోపాధ్యాయుడు
కవి,వ్యాఖ్యాత,వ్యాసకర్త
అమలాపురం
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.
9110313596

విశ్వాసమే ఆలంబనగా..!

బడుగు బలహీన కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ

తాళ్లపూడి, 29 మార్చి (మనం న్యూస్)పేదల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, బిసి ల సంక్షేమం, పేదలకు సంక్షేమాన్ని అందించే ఎన్నో ప్రణాళికల తో అన్న ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ అని పలువురు నాయకులు పేర్కొన్నారు. 43 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భన్గా తాళ్లపూడి మండలం లోని టీడీపీ శ్రేణులు శనివారం వేడుకలు నిర్వహించారు. దీని లో భాగంగా మండల కేంద్రమైన తాళ్లపూడి లో టీడీపీ మండల అధ్యక్షులు నామన పరమేశ్వరరావు అధ్యక్షతన పార్టీ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళుకు అర్పించారు. ఈ కార్యక్రమం లో బి.సి.నాయకులు ఉడతా వీరేంద్ర, మైగాపుల సంపతి, సూర్య, శ్రీనివాస్, కిరణ్, స్వామినాయుడు, సత్తిబాబు, నాయుడు హనుమంత రావ్, గుండు బోగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .అన్నదేవరపేట గ్రామం లో సీనియర్ నాయకులు కోటారు వెంకట్రావు అద్వర్యం లో ఎన్టీఆర్ విగ్రామ్ వద్ద పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో మైనం గంగరాజు, కవల రామాంజనేయులు, సాజుపల్లి సన్యాసి రావు, ఎలుగుబంటి కృష్ణ, కుచిపూడి గోపాల కృష్ణ, కాట్రగడ్డ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.మండల లోని పెద్దేవం గ్రామం లో పార్టీ అధ్యక్షులు కోడి శంకరం అద్వర్యంలో పలువురు నాయకులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు రేకపల్లి ముత్యాలరావు, తీగిరిపల్లి గోపి, బోడపాటి గంగరాజు, తీగిరిపల్లి కనకరత్నం, నామన బూరయ్య, రాజేష్ తడితరులు పాల్గొనగా సినీయర్ కార్యకర్త తీగిరిపల్లి బొందియ్య ను సన్మానించారు.తాళ్లపూడి మండలం తాడిపూడిలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు లో భాగంగా నామా కొండబాబు యూత్ ఆధ్వర్యంలో అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సిద్దన రాధాకృష్ణ, తిరుమలశెట్టి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.అన్నదేవరపేట లో యువగళం నాయకులు అద్వర్యం లో తెలుగు దేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి జెండా ఆవిష్కరించారు. పార్టీ కి వెన్నంటి ఉన్న సీనియర్ నాయకులు , కార్యకర్తల త్యాగాలను గుర్తించి వారికి శాలువాలు కప్పి తెలుగుదేశం పార్టీపై అభిమానాన్ని చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూచిపూడి హనుమంత రావు, కాకర్ల సత్యేంద్ర , కూచిపూడి గణేష్, తొండేపు భరత్, కూచిపూడి సూర్య తేజ, కూచిపూడి నరేంద్ర, రేగడమిల్లి పండు, జిట్టిమోలు రామకృష్ణ , పెనుగొండ బంగారు బాబు, తాత శ్రీను, పేరూరి రమణ, పోలోతు రాజు, కూచిపూడి శివ, విరమళ్ళ బంగారు బాబు, మేన్నీ సత్తిబాబు, కొండె రమణ, ఐనాల గోపి, శ్రీకర్, గణేష్, రేగడమిల్లి దుర్గ ప్రసాద్, కొండె బంగారం, పాక అచ్చియ్య తదితరులు పాల్గొన్నారు. తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామం.లో పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ రాపాక రాజేశ్వరి, టీడీపీ నాయకులు చెరుకూరి వెంకటరావు, మాజీ సర్పంచ్ మద్దిపాటి ప్రకాశం సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంట కోతకు వచ్చింది

గిట్టుబాటు లేని ధాన్యం ధర, అయోమయంలో అన్నదాతలు

గొల్లప్రోలుమార్చి 29మనం న్యూస్, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయ ఆధారంగా జీవనం సాగిస్తున్నారు అలాంటి అన్నదాతలకు వరి సా గు పరిస్థితి అద్వానంగా మారింది గడచిన ఖరీఫ్ సాగు ఆదిలోనే విపరీతమై న. వానలకు వరదలు కారణంగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం లో వందలాది ఎకరాల వరి సాగు వరద ముంపు నకు గురై రైతులు తీరని కష్టాన్ని నష్టాలను ఎదురుకోవలసి వచ్చింది.పోనీలే భూమాత దాల్వా సాగులోనైనా రైతన్న కష్టానికి ఫలితం దక్కుతుంది అన్న ఆశతో అన్నదాతలు పుట్టిన చోటల్లా అప్పులు తెచ్చి 2 వ పంట సాగుకు సిద్ధపడ్డారు దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్లో వ రి పండించే రైతులు కష్టాన్ని గుర్తించలే కపోవటమే రైతుపండించిన వరిధాన్యాని కి.మార్కెట్లో సరైన మద్దతు ధర లభించడం లేదని గొల్లప్రోలు మండలంలో సీతానగరం లక్ష్మీపురం ఏపీ మల్లవరం తాటిపర్తి ఏ విజయనగరం గ్రామాల ఆయ కట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై గొల్లప్రోలు మార్కెట్లో రైస్ మిల్లర్లు ధాన్యం వ్యాపారులు మండలంలో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు ఎక్కడ కొనే పరిస్థితి కనిపించడం లేదు. అవసరమైతే రైస్ మిల్లర్లు ధాన్యం వ్యాపారులు ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం దిగుమతులు రైస్ మిల్లర్లు వ్యాపారులు సాగిస్తున్నారు.. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను దళారుల సహకారామ్ తో రైస్ మిల్లర్లు ధాన్యం వ్యాపారులు రైతు కష్టాన్ని అడ్డగోలుగా మింగేస్తు కోట్ల రూపాయలు విలువచేసే సిరాస్తులను సమకూర్చు కుంటున్నారు అని రైతులు వాపోతున్నారు . మార్కెట్లో ప్రస్తుతం 100 కేజీల ఉప్పు బస్తాధర 1500 వందలు ధర పలుకుతుంటే 75 కేజీల ధాన్యం బస్తా ధర 14వందలు ధర పలుకుతుం ది. ఇది ఈ లా ఉంటే పిఠాపురం గొల్లప్రో లు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ 75 కేజీల ధాన్యం బస్తా కి దళారుల సహకారంతో 77 కేజీల 200 గ్రాములు చొప్పున రైతుల వద్ద మింగేస్తున్నారు మరో కొంతమంది రైసుమిల్లర్స్ ధాన్యం కొనుగోలు సేజన్ ఏర్పడిందంటే చాలు రైస్ మిల్లర్స్ లో ఉన్నటువంటి వై బీర్జీలు ద్వారా రైతు వద్ద నుండి 10 టన్నుల ధాన్యం మిల్లుకు పంపిస్తే అక్కడ కాటా తొమ్మిది టన్నులు న్నారచూపిస్తుందని రైతులకు ఎగనామం పెడుతున్నారు దీనిపై రైతుల వద్ద నుండి అడ్డగోలుగా దోచుకున్న సొమ్ములతో ప్రతి రైస్ మిల్లరు ధాన్యం వ్యాపారులు సంవత్సరానికి చిన్న వ్యాపారికి మూడు కోట్ల నుండి ఐదు కోట్లు పెద్ద రైస్ మిల్ వ్యాపారులకు సంవత్సరానికి 10కోట్లు నుండి 20 కోట్లుచొప్పునఆదాయం సమకూర్చు కుంటున్నారని పలువురు గొల్లప్రోలు రైతులు తెలియజేస్తున్నారు దేశానికి పిడికెడుఅన్నం పెట్టే రైతుల పరిస్థితి అప్పులుసుడిగుండంలో మునిగిపోతున్న ము అన్నారు ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు ఆరుగాలం సాగు చేసి పండిస్తున్న వరి ధాన్యానికి సరైన మద్దతు ధర కల్పించాలని అలాగే పిఠాపురం నియోజకవర్గంలో రైస్ మిల్లర్స్ సాగిస్తున్న 77 కేజీల ధాన్యం దందాపై పిఠాపురం శాసనసభ్యుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైస్ మిల్లర్లుఆ గడాలకు అడ్డకట్ట వేయాలని పిఠాపురం లో, యు కొత్తపల్లి పిఠాపురం గొల్లప్రోలు మండలాలరైతన్నలుత మనుఆదుకోవా లంటూ మనం జాతీయ తెలుగు దినపత్రిక ద్వారా ప్రార్థిస్తున్నారు,,,.

సామరంగం చౌక్ లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజయవాడ మార్చి 29 (మనం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు కేశినేని శివనాథ్ చిన్ని పార్లమెంటు సభ్యులు ఆదేశాలతో 37వ డివిజన్ లో పిల్ల సుదర్శన్ రావు అధ్యక్షతన చౌక్ లో రాజు సోలంకి జండా ఆవిష్కరణ చేశారు మరుపుల్ల తిరుమలేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశా రు రమణయ్య కూల్ డ్రింక్ షాప్ సెంటర్లో శ్రీరామ్ వెంకట సుబ్బారావు జండా ఆవిష్కరణ చేశారు తర్వాత కేక్ కటింగ్ స్వీట్స్ పంపిణీలు జరిగింది ఈ కార్యక్రమంలో సీరం మల్లేశ్వర అతిథిగా విచ్చేశారు అమరా కృష్ణ ప్రధాన కార్యదర్శి 37 డివిజన్ అడ్డూరి లక్ష్మణ కాటు పిల్ల శివ నాగ కుమార్ మువ్వల జయరాం పుప్పాల రమణ శ్రేయోభిలాషులు అభిమానులు

జగ్గయ్యపేటలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జగ్గయ్యపేట మార్చి 29 మనం న్యూస్బితెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ లో గల అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూతెలుగు జాతి కోసం 1983 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ప్రారంభించి, 9 నెలల్లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు అని కొనియాడారు.అణగారిన వర్గాల కోసమే ఎన్టీఆర్ ఈ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఈ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు వచ్చిందన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని, చంద్రబాబు నాయుడు అడుగు జాడల్లో నడవాలని తాతయ్య పిలుపునిచ్చారు.బి

ఈ కార్యక్రమంలో

మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ,గింజుపల్లి రమేష్, దూళిపాళ్ల లక్ష్మణరావు, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు,ఇర్రి నరసింహారావు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, సామినేని మనోహర్, కంచేటి గీతారాణి, గింజుపల్లి వెంకట్రావు, తెలుగుదేశం నేతలు షేక్ ఖాసిం, సూర్యదేవర రాంప్రసాద్, వేదులాపురి సైదా, కర్ల జోజి, మీసాల చిట్టిబాబు,మల్లెల కొండ, కటికల అనిల్, కర్రీ చిన్న, నూకల బాలకృష్ణ, భోజరాజు,మెడక కోటేశ్వరరావు, కోటగిరి సుధాకర్, షేక్ మదార్, షేక్ జమీర్, తోట శంకర్, దువ్వల రామకృష్ణ, కాట గాని నరసింహారావు, మారేపల్లి భాష, గోగుల సీతారాములు, కేళి నాగేశ్వరరావు, నల్లజాల రామకృష్ణ, తాళ్లూరి సోమయ్య, ఓర్సు వీరన్న, వేముల రామకృష్ణ, కళ్యాణం సూర్యప్రకాష్, యామర్తి బోస్ యాదవ్, తాండవ కృష్ణ, చిలుకూరి కార్తీక్, గింజుపల్లి కృష్ణ, షేక్ అక్బర్, దగ్గుపాటి శ్రీను, గాలం శ్రీను, గుంజ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

లీలావతి లో ఉగాది పండుగ సంబరాలు

మైలవరం మార్చి 29 మనం న్యూస్: స్థానిక లీలావతి గిరిజన పాఠశాలలో విశ్వావసు నూతన తెలుగు సంవత్సరాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉడత లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉగాది ప్రతి యుగానికి ఆది అని, ఏ మంచి కార్యక్రమానికైనా ఈ ఉగాది పండుగ రోజు ప్రారంభించడం సాంప్రదాయంగా వస్తుందని అన్నారు. ఈ విశ్వావసు నామ సంవత్సరం రైతులకు, విద్యార్థులకు వారి వారి వృత్తులలో విశ్వాసం కలిగి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అంతకుముందు విద్యార్థులు తెలుగు సాంప్రదాయాన్ని ఉట్టిపడేలా వివిధ వేషధారణలు ధరించి అలరించారు. తర్వాత ఉగాది షడ్రుచుల సమ్మేళనముతో ఉగాది పచ్చడిని తయారు చేసి అందరూ దానిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జంజనం రాధాకుమారి, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

పాలకొల్లు, మార్చి 29,మనం ప్రతినిధి :తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా పాలకొల్లు బంగారు వారి చెరువు గట్టు రావి చెట్టు సెంటర్ లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం ని మహిళలు ,యువకులు,కార్యకర్తలు,నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ స%శీ%దర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు విగ్రహం కి పూలమాలలు వేసి ,పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సదర్భంగా జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కర్నేన గౌరునాయుడు గారు మాట్లాడుతు బి సీ లకు రిజర్వేషన్లు కల్పించిందని, ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పదంలో నడి పినపార్టీ తెలుగు దేశం ,తెలుగు వారికి గౌరవం,గుర్తింపు ను ఎన్టీఆర్ తీసుకు వచారు అని అ న్నారు. రోజారమణి మాట్లాడుతు మహిళలకు ఆస్తిలో సమానహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించి , స్త్రీలనీ గౌరవించింది అన్న స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు,ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తెలుగు దేశం పార్టీ అన్నారు.ఈ కార్యక్రమం లో వరదశేషు,కె.సుబ్బారావు,మజ్జి మహాలక్ష్మి ,శేఖర్ బాబు,బుద్ధ బాబు,మోహన్,కె.కృష్ణ,ఎస్ ధనలక్ష్మి,వరలక్ష్మి, టి డీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వెలివెల గ్రామం లో

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా పాలకొల్లు మండలం వెలివెల గ్రామం లో ఘనంగా జరిగాయి.సర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు,కోటి రాంబాబు, పెద్దింటి శ్రీనివాసరావు,గెడ్డం కుటుంబ రావు, దొమ్మటి ఏసుబాబు, కొప్పినీడి శ్రీనివాస్ రావు,తదితరులు పాల్గున్నారు.

పార్టీ ఆవిర్భావ దినోత్సవ లో పార్టీ జండా

ఎగరవేసిన రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కోమటి సుధాకర రావు

మైలవరం మార్చి 29 మనం న్యూస్:స్థానిక నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో తెలుగు దేశ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, పార్టీ అధిష్ఠానం ఆదేశానుసారం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనల తో మరియు పార్టీ కార్యాలయం నాయకుల ఆహ్వానం మేరకు తెలుగు దేశ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కోమటి సుధాకర రావు మైలవరం నియోజకవర్గం తెలుగు దేశ పార్టీ ప్రధాన కార్యాలయాల్లో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వర్యులు, పద్మశ్రీ స్వర్గియ అన్న నందమూరి తారరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి తెలుగు దేశ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు దేశ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేశారు.

నిబంధనలు పాటించకుండానే ఛాంబర్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తొలగింపు

కళాశాల అభివృద్ధికి తోడ్పడిన ప్రిన్సిపాల్ తొలగింపు పట్ల విమర్శలు

పాలకొల్లు,మార్చి 29,మనం ప్రతినిధి :పాలకొల్లు కేవీఎం చాంబర్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను కనీస నిబంధనలు పాటించకుండా ఆ కళాశాల యాజమాన్యం మహిళ అని కూడా చూడకుండా ఆకస్మికంగా తొలగింపు చేయడం పట్ల కళాశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తుతున్నాయి. మూడు సంవత్సరాలు క్రితం ఈ కళాశాలలో ప్రిన్సిపాల్ గా జాయిన్ అయినప్పుడు ఉన్న విద్యార్థుల సంఖ్య 456 కాగా ఇప్పుడు 712 కు పెరిగింది. ప్రతి ఏటా మెరిట్ విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుంది. అయినప్పటికీ ఆకస్మికంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ ను తొలగించడం దారుణమని పలువురు అంటున్నారు. కార్మిక చట్టాలు ప్రకారం ఎవరినైనా ఉద్యోగం నుంచి తొలగించాలంటే రెండు నెలలు ముందుగా నోటీస్ ఇవ్వాలి లేదంటే ఆరు నెలల జీతం అయినా ముట్ట చెప్పాలి. అదేమీ చేయకుండా ఆకస్మికంగా ఓ మహిళను నిర్దాక్షిణ్యంగా అదే రోజు చెప్పి అదే రోజు వెళ్లిపొమ్మనడం ఎంతవరకు సమంజసమని పలువురు విమర్శిస్తున్నారు. ఇదే కళాశాలలో రిటైర్ అయిపోయిన ప్పటికీ, ఆరోపణలు ఉన్న వ్యక్తిని 10 ఏళ్ల నుంచి ఎలా కొనసాగిస్తున్నారని మరికొందరు ప్రశ్నిస్తున్నారు.

విధుల్లోకి తీసుకోవాలి లేదంటే నష్టపరిహారం ఇవ్వాలి

నిర్దాక్షిణ్యంగా తొలగించిన కెవిఎం ఛాంబర్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను తక్షణమే వీధుల్లోకి తీసుకోవాలని పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. లేదంటే ఆ మహిళ ప్రిన్సిపాల్ కు కార్మిక చట్టం నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన ఆరు నెలల జీతం చెల్లించి న్యాయం చేయాలని, విద్యార్థులు తల్లిదండ్రులు, పలువురు మహిళా సంఘం ప్రతినిధులు, కోరుతున్నారు.

తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ..

కొవ్వాసు జగదీశ్వరి,,పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు..

ఘనంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం. పోలవరం,మార్చి29 (మనంన్యూస్): తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం మహానుభావుడు నందమూరి తారక రామారావు ఆలోచన నుండి పుట్టిన పార్టీయే తెలుగుదేశం పార్టీ అని పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. పోలవరం మండలం చేగొండపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గ మహిళా నాయకులు కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పెద్ద ఎత్తున వచ్చిన కార్యకర్తలు,అభిమానుల కేరింతల మధ్య కేక్ కట్ చేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి తెలుగుపార్టీ జెండాను జగదీశ్వరి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం మహానుభావుడు నందమూరి తారక రామారావు ఆలోచన నుండి పుట్టిన పార్టీయే తెలుగుదేశం పార్టీ అని ఆమె అన్నారు. మహానుభావుడు ఎన్ టిఆర్ ఆలోచనతో 1982 మార్చి 29న ఆవిర్భవించిన తెలుగు పార్టీ 43 వసంతాలు పూర్తిచేసుకొని 44వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ 43 ఏళ్ల ప్రస్థానంలో పేద, మధ్య తరగతి వారికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన పార్టీ తెలుగు పార్టీ అని అన్నారు.మహిళలకు ఆస్తి హక్కులో సమాన వాటా కల్పించిన మహానాయకుడు ఎన్ టిఆర్ అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేయడంలోనూ,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన నిలబడటంలోనూ ప్రత్యేక ముద్ర వేసుకుందని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పెద్దఎత్తున జరిగిందని ఆమె అన్నారు.కూడు,గూడు, నీడ అనే నినాదంతో మహా నేత ఎన్ టిఆర్ పేద ప్రజలపై చూపిన బాటలో అందరు పయనించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో బొ రగం బొజ్జిదొర, నాగేశ్వర రావు, అనిల్, కొవ్వాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ క్రికెట్ అకాడమీ కి ఎంపికైన వరుణ్ సాత్విక్, రాజేష్ లను అభినందించిన ఎంపీ కేశినేని శివనాథ్ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్

జగ్గయ్యపేట మార్చి 29 మనం న్యూస్ జగ్గయ్యపేట పట్టణానికి చెందిన టి. వరుణ్ సాత్విక్, ఎన్. రాజేష్ లు అండర్ 19 ఆల్ ఇండియా స్థాయి కుచ్ బెహర్ ట్రోఫీలో ఆంధ్ర రాష్ట్ర జట్టు నుండి ఉత్తమ ప్రతిభ కనపర్చిన 6 క్రీడాకారులను నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్ సీఏ) కి ఎంపిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఇద్దరు క్రీడాకారులు జగ్గయ్యపేట పట్టణానికి చెందిన వరుణ్ సాత్విక్ బ్యాటర్ గా 6 మ్యాచులలో 470 అత్యధిక పరుగులు చేసినాడు, రాజేష్ స్పిన్ బౌలర్ గా 6 మ్యాచ్లలో అత్యధిక వికెట్లు 34 తీసి ఎన్సీఏ కి సెలెక్ట్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) కార్యాలయం నందు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ , ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తో కలిసి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ %డ% ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ జగ్గయ్యపేటలో క్రికెట్ అభివృద్ధికి తోడ్పడుతానని, అదేవిధంగా జగ్గయ్యపేటలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. చిన్ని, రఘురామ్, తాతయ్య లు వరుణ్ సాత్విక్, రాజేష్ లు రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలకు ఎదగాలని వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కోచ్ రాజేంద్రప్రసాద్, బివిసుధీర్, కుంచపు హరి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణముల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

జగ్గంపేట మార్చి 29: మనంన్యూస్. జగ్గంపేట. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో సమగ్ర శిక్ష కాకినాడ జిల్లా వారి ఆధ్వర్యంలో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాలకు సంబంధించిన 31 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ విద్యార్థులకు అలింకో సంస్థ వారి వీల్ చైర్లు, సిపి చైర్లు, రో లెటర్లు, బ్యాటరీ సైకిళ్లు, ట్రై సైకిల్లు, చెవి మిషన్లు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున ఎంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, మారిశెట్టి భద్రం ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, మండల ప్రత్యేక అధికారి హౌసింగ్ పీడీ, ఎంపీడీవో, మూడు మండలాల ఎంఈఓ లు, యుటిఎఫ్ నాయకులు, మూడు మండలాల ఐఆర్పిలు, ఎంఆర్సి సిబ్బంది, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేలేరుపాడు. లో ఘనంగా టిడిపి 43 ఆవిర్భావ దినోత్సవం

వేలేరుపాడు మార్చి 29(మనం న్యూస్)మండలం వసంతవాడ మరియు మద్దిగట్ల గ్రామాల్లో శనివారం జరిగిన తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏపీ ట్రైకార్ చైర్మన్ %డ% పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొరగం శ్రీనివాసులు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పార్టీ జెండా ను ఎగురవేయటం జరిగింది. అదేవిధంగా మద్దిగట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన పార్టీ దిమ్మెను ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించటం జరిగింది. అనంతరం రేపాకగొమ్ము గ్రామానికి చెందిన పొనగంటి హరిబాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, మాజీ జెడ్పీటీసీ శాఖమూరి సంజీవులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు కురిమెళ్ళ సుధాకర్, మండల తెలుగుయువత అధ్యక్షుడు కోటిపల్లి ముత్యాలరావు, కొమ్మన వెంకటేశ్వరరావు,కరటూరి రాధాకృష్ణ, పసుపులేటి లక్ష్మయ్య, అమరవరపు వెంకన్న, కుంజా విజయ్, పదం రమేష్, చాపర్ల శ్రీను, సరియం రాజులు, కట్టే లక్ష్మయ్య, బేతి కిరణ్, ఎస్ రామకృష్ణ,రామారావు , రాధాకృష్ణ,సత్యనారాయణ, ఎస్ రవి ,ఎస్ మోహన్, ముత్యాలు,సీతారాములు,దుర్గారావు, ఎస్.కె పాషా , కట్టం రాంబాబు, దొరబాబు, వీర్రాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

పోలవరంలో స్వయం సోపానం ఉపాధి రుణాలకు ఏప్రియల్ 2, 3 తేదీలలో ఇంటర్వ్యూలు.

.శ్రీనివాస్ బాబు ఎంపిడిఓ పోలవరం..

పోలవరం, మార్చి 29(మనం న్యూస్): పోలవరం మండలం లో స్వయం సోపానం ఉపాధి రుణాలకు వచ్చే నెల రెండు, మూడు తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి చెరుకూరి శ్రీనివాస్ బాబు తెలిపారు.వచ్చే నెల ఏప్రియల్ రెండు, మూడు తేదీలలో స్వయం సోపానం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, వివిధ కార్పొరేషన్లో ధరఖాస్తు చేసుకున్న వారు మండలం పరిషత్ కార్యాలయంలో ఉదయం నుండి హాజరు కావాలని ఎం డిఓ కోరారు.లబ్ధిదారులకు పోలవరం స్టేట్ బ్యాంక్, తాళ్ళ పూడి యూనియన్ బ్యాంక్,జిల్లా సహకార బ్యాంక్, దొండపూడి ఆంధ్రా బ్యాంక్,గూటాలా కెనరా బ్యాంక్ పరిధిలో ఉంటుందని శ్రీనివాస్ బాబు అన్నారు.

పారిశుద్ధ్యలపై ప్రత్యేక దృష్టి

యు. కొత్తపల్లి మార్చి 29 (మనం న్యూస్) గ్రామాలలో పేరుకు పోతున్న పారిశుద్ధ్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఇచ్చినట్లు పిఓపిఆర్డి కర్రీ హరికృష్ణ సత్యారెడ్డి తెలిపారు దీనిలో భాగంగా శనివారం నాగులపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న డ్రైనేజీల పూడికతిత పనులను పర్యవేక్షించారు. కాలవుల్లో చెత్త చెదారం పెరిగిపోవడంతో డ్రైనేజీ వాటర్ రోడ్లపైకి చేరుతుండడంతో పూడికతీత పనులు చేపట్టడం జరిగిందన్నారు గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కార్యదర్శులకు తెలిపారు గ్రామస్తులు తడి, పొడి చెత్తలను వేరువేరుగా ఉంచి పంచాయతీ పారిశుద్ధ్య వాహనాలు వచ్చినప్పుడు అందే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు

పేదల కోసం ఆవిర్భవించింది తెలుగుదేశం పార్టీ

యు.కొత్తపల్లి మార్చి 29 (మనం న్యూస్) బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ ఏర్పడిందని తెలుగుదేశం నాయకుడు గుండా అప్పారావు తెలిపారు.శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వాకతిప్ప గ్రామంలో టిడిపి నాయకులు కార్యకర్తలు టిడిపి జెండాను ఆవిష్కరించి కేకును కట్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేదం ప్రజల బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ అహర్నిశలు పనిచేస్తుందని అన్నారు టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రజలు ఒక పండుగ వాతావరణంల జరుపుకుంటున్నారని అన్నారు కూటమి ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమాలు అమలు చేస్తుందని రానున్న రోజుల్లో కూడా సంక్షేమం, అభివృద్ధి జరిగేలాగా తెలుగుదేశం పార్టీ ముందుకు వెళ్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

రాంకో సిమెంట్స్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు, గ్రామా ల ప్రముఖులకు ఆత్మీయ సత్కారాలు

జగ్గయ్యపేట మార్చి 29 మనం న్యూస్విశ్వా బస్సు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాంకో సిమెంట్ జయంతిపురం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులకు ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు.స్థానిక రాంకో సిమెంట్ జయంతిపురం వారి ఆధ్వర్యంలో నూతన తెలుగు సంవత్సరం అయినా శ్రీ విశ్వ వాసు నామ ఉగాది పురస్కారాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ యొక్క దత్తత గ్రామాలైన. ధర్మవరం పాడు తండా, జయంతిపురం, కౌతా వారి అగ్రహారం, రావిరాల మరియు బుదవాడ గ్రామ పెద్దలను, గ్రామ కమిటీ మెంబర్స్ ను సుమారు 159 మందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవత్సవ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ – వర్క్స్ ఎస్వీ.ఆర్కే మూర్తి రావు మరియు సీనియర్ జనరల్ మేనేజర్ అకౌంట్ అడ్మినిస్ట్రేషన్ ఫరూక్ మహమ్మద్ , సీనియర్ డీ.జిఎం. హెచ్.ఆర్ రామకృష్ణ సాయి . ఇతర హెచ్ ఓ డి లు, యూనియన్ మెంబర్స్ పాల్గొనడం జరిగింది. నూతన సంవత్సరంలో కర్మాగారం మరింత అభివృద్ధి చెంది సమీప గ్రామాలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాష్టైశ్వర్యాలతో ఉండాలని ఈ సందర్భంగా కంపెనీ ప్రెసిడెంట్ ఆశీష్ కుమార్ శ్రీ వాస్తవ కోరారు.

పేద, బడుగు , బలహీనవర్గాల సంక్షేమ పథకాలకు నాంది పలికిన ఎన్టీఆర్

- ఆదర్శ నాయకులు ఎన్టీఆర్ చేతుల మీదుగా ఆవిర్భవించి, చంద్రబాబు సారధ్యంలో ప్రజ్వరిల్లుతున్న ప్రజల పార్టీ.
- తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు శుభాకాంక్షలు.
- రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ...

పాలకొల్లు, మార్చి 29,మనం ప్రతినిధి తెలుగుదేశం పార్టీ స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో అధికారంలోకి తీసుకువచ్చిన స్వర్గీయ నందమూరి తారక రామారావు దేశానికే ఆదర్శనీయులు అని మంత్రి రామానాయుడు అన్నారు. శనివారం స్థానిక గాంధీ బొమ్మల సెంటరులో స్వర్గీయ యన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు.పార్టీ జెండాను మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు.ప్రభుత్వం హాస్పిటల్ లో రోగులకు, సిబ్బందికి పండ్లు, రొట్టెలు,పాలు మంత్రి రామానాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి సంక్రాంతి,క్రిస్టమస్,రంజాన్ ఎంత పెద్ద పండుగలో అదే స్థాయిలో తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం పండుగ వేడుకలు రాష్ట్రంతో పాటు మన తెలుగువారు ఉన్నచోట కూడా ఘనంగా జరుగుతున్నాయని అన్నారు.నాడు ఎన్టీఆర్ అమలు జరిపిన సంక్షేమ పథకాలు నేడు ప్రపంచమంతా ఆదర్శంగా నిలిచాయని, నిరుపేదలు ఆర్థికంగా ఎదిగి సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం కలిగిందని అన్నారు. జాతీయస్థాయిలో కాంగ్రెసేతర పార్టీలను కూడగట్టి నేషనల్ ఫ్రంటు ఏర్పాటు ఏర్పాటుచేసి చైర్మన్ గా వ్యవహరించిన అన్న ఎన్టీఆర్ దేశానికే ఆదర్శనీయులు అయ్యారని అన్నారు.ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకుని చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు,సంస్కరణలతో మంచి ప్రజాపాలన సాగిస్తున్నారని అన్నారు. చరిత్రలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిపోయేలా అమరావతి రాజధాని,పోలవరం ప్రాజెక్టు పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు చంద్రబాబు కల్పించనున్నారని అన్నారు.రెండు రూపాయలు కిలో బియ్యం,వెనుకబడిన తరగతులకు రాజకీయ రిజర్వేషన్లు,పక్కాఇండ్లు, పింఛన్లు,దీపం పథకం,డ్వాక్రా సంఘాలు,మహిళలకు ఆస్తిలో సమాన హక్కుతదితర పథకాలు కల్పించిన ఘనత టిడిపిదేనని అన్నారు.విజన్ 2020 పెడితే ఆ రోజు ప్రతిపక్షం హేళన చేశారని సైబరాబాదును సాఫ్టవేరు రంగం ద్వారా పక్క రాష్ట్రాలకు వెళ్ళనవసరం లేకుండా యువతి,యువకులు వేలాదిమంది ఉద్యోగ అవకాశాలు పొంది లక్షలాది రూపాయలు జీతం పొందుతున్నారని అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కోటి సభ్యత్వాలతోపాటు భీమా పథకం వర్తింప చేస్తున్న ఏకైక పార్టీ టిడిపి అన్నారు.నారా లోకేష్ యువగలం పాదయాత్ర ద్వారానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని,రాష్ట్ర యువతీ యువకుల భవిష్యత్తు కోసం నిరంతరం ఆలోచనలు చేసే వ్యక్తి అన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో పేదలు బడుగు బలహీన అట్టడుగు వర్గాల సంక్షేమ పథకాలకు నాంది పలికిన ప్రజాపార్టీ అన్నారు.చంద్రబాబు ఆనాడు 2020 విజన్ తో ప్రగతి సాధించారని,నేడు 2047 విజన్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని మంత్రి రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,హాస్పిటల్ సూపర్డెంటు డా.ఓ రవికుమార్,వైద్యాధికారులు,నాయకులు గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చేట్టి బాబు,ఉన్నమట్ల కబర్ధి,కోడి విజయభాస్కర్, జక్కంపూడి కుమార్,కర్నేని రోజారమణి, కర్నేని గౌరునాయుడు, మామిడిశెట్టి పెద్దిరాజు, పాలవలస తులసీరావు, ధనాని సూర్యప్రకాష్,బందెల భాస్కరరావు,పాముల రజనీకుమార్,షేక్ శిలార్, సల్మాన్ భాజీ, మల్లంపల్లి పకీరుబాబు,వట్టం గణేష్, బోనం నాని,చినమిల్లి గణపతిరావు,అందే కోటివీరభద్రం,పీతల శ్రీనివాసు,హాస్పిటల్ సిబ్బంది, రోగులు వారి బంధువులు, టిడిపి,బిజెపి,జనసేన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర ని దర్శించుకున్న సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట మార్చి 29 మనం న్యూస్జగ్గయ్యపేట మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను దర్శించుకున్నారు. తెలుగుసంవత్సరంలో ఆఖరి శనివారం కావటంతో సామినేని ఉదయభాను తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. సామినేని స్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంగా ఆలయ చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, ఆలయ కార్యం నిర్వహణ అధికారి వరప్రసాద్ లు స్వామివారి దర్శనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలోజనసేన నేతలు కటారి హరిబాబు ఎం వీరయ్య చౌదరి, రంగా శ్రీనివాస్ ఎం శివ శ్రీనివాస్ తదితరప్రముఖులు జనసేన నేతలుపాల్గొన్నారు.

ఆశ్లీల నృత్యాలు పై కేసు నమోదు

యు.కొత్తపల్లి మార్చి 29 (మనం న్యూస్) మూలపేట గ్రామంలో ఈనెల 26వ తేదీ అర్ధరాత్రి పోలేరమ్మ జాతరలో నిర్వహించిన ఆశ్లీల నృత్యాలపై ఆలయ కమిటీ సభ్యులపై శనివారం కేసు నమోదు చేసినట్లు కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ తెలిపారు గ్రామదేవతల జాతర్లలో ఎవరైనా ఆస్లీల నృత్యాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు పండగలలో సాంప్రదాయమైన నృత్యాలు ఆటలు ఉండాలని తెలిపారు. గ్రామదేవతల పేర్లు చెప్పి అసంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు

శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ

గాంధీనగర్ మార్చి 29 మనం న్యూస్):శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాతలు మోహన్ పబ్లికేషన్స్ రామచంద్రరావు, పుప్పాల సాంబశివరావు, శివమ్మల సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్,సముద్రాల వినయ్ కుమార్, గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబత్తి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో నారాయణ ఉద్యోగమేళా

రాజమహేంద్రవరం, మార్చి 29, మనం న్యూస్ : స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జేకేసీ ఆధ్వర్యంలో ఎ.జి.యమ్ అలీషా అధ్యక్షతన పి.జీ విద్యార్థులకు ఇ - టెక్నో ఆంగ్ల మాధ్యమిక పాఠశాల అధ్యాపక పోస్టులకు శనివారం క్యాంపస్ ఇంటర్వ్యూలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పిజీ విద్యార్థులు రెండు వందల మందికి పైగా అత్యుత్సాహంతో పాల్గొన్నారు. విద్యార్థుల ఎంపిక వ్రాత పరీక్ష , డెమో , ఇంటర్వ్యూ మూడు విభాగాల్లో నిర్వహించి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.యమ్ అలీషా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారిని అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది అధ్యాపకులన్నారు. ఒక పుస్తకం వంద మంది స్నేహితులతో సమానమైతే ఒక ఉపాధ్యాయుడు వేయిపుస్తకాలతో సమానమని తెలియజేశారు. అటువంటి రంగంలో అడుగుపెట్టడం అత్యుత్తమ కార్యమని తెలియ జేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్.కె , జె.కె.సి కో -ఆర్డినేటర్ డాక్టర్ బి.హరినాథ్ రెడ్డి, ఇంటర్నిప్ కో-ఆర్డినేటర్ వై.రాము, నారాయణ జోనల్ కో- ఆర్డినేటర్ గోపినాయుడు, ఉభయ గోదావరి జిల్లాల హెచ్. ఆర్ మేనేజర్ సుభద్రా దేవి, శివమోహన్, కెమిస్ట్రి, ఫిజిక్స్, మ్యాథ్స్ , బయాలజీ, జువాలజీ, తెలుగు సబ్జెక్టు హెచ్.ఓ.డి.లు, ఎ.ఓ పాల్గొన్నారు. .

రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డిని పరామర్శించిన తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట మార్చి 29 మనం న్యూస్రాజ్యసభ సభ్యులు ఉమ్మడి కృష్ణా, గుంటూరు రీజనల్ కోఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవలే కాలంలో స్వర్గస్తులైనందున ఒంగోలులోని వారి స్వగృహం నందు వై.వి సుబ్బారెడ్డి ని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు తనుబుద్ధి చంద్రశేఖర్ రెడ్డి, న్యాయవాది శివరాత్రి పృథ్వీరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి దేవినేని ఉమా జన్మదినోత్సవ వేడుకలు

ఇబ్రహీంపట్నం మార్చి 29 మనం న్యూస్ఇబ్రహీంపట్నం తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుబొయిన శివ ఆధ్వర్యంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు జన్మదిన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫెర్రీ రోడ్ లోని స్థానిక వ్యాపారులతో కలసి ఉమా పుట్టినరోజు నిర్వహించిన సందర్భంగా చెన్నుబోయిన శివ మీడియాతో మాట్లాడుతూ అలుపెరుగని శ్రామికునిగా, అహర్నిశలు పార్టీ కోసం పని చేస్తున్న నాయకులు దేవినేని ఉమా అని, పదవుల కోసం కాకుండా పార్టీ కోసం పనిచేసే ఏకైక నాయకుడు దేవినేని ఉమా అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

కోడి విజయభాస్కర్ కే పాలకొల్లు ఏఎంసి చైర్మన్ పీఠం!

అధ్యక్షులు కోడి విజయభాస్కరరావు పేరు ఖరారు అయినట్లు తెలిసింది. ఈ పదవికి ఆశావహులైన కోడి విజయ భాస్కరరావు, పెచ్చేట్టి బాబు, కడలి గోపి, మామిడి శెట్టి పెద్దిరాజు ల నుండి మంత్రి నిమ్మల రామానాయుడు ఇప్పటికే అభిప్రాయ సేకరణ జరిపినట్లు తెలిసింది. అభిప్రాయ సేకరణలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ అందరిని గుర్తించి రాబోయే కాలంలో తగిన విధంగా పదవులు ఇప్పించడం జరుగుతుందని హామీ ఇచ్చినట్టు తెలిసింది. అభిప్రాయ సేకరణ లో కోడి విజయ భాస్కర్ రావు పేరును మిగిలిన ముగ్గురు ఆశావాహులు ఏక గ్రీవం గా సూచించినట్లు తెలిసింది. అనంతరం మంత్రి నిమ్మల కోడి విజభాస్కర్ రావు పేరు ను ఖారారు చేసి అధిష్టానానికి పంపినట్లు తెలిసింది.

పాలకొల్లు, మార్చి 29,మనం ప్రతినిధి :పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కి పాలకొల్లు మండల టిడిపి ప్రస్తుత

వైసిపి కార్యకర్తలను పరామర్శించిన తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట మార్చి 29 మనం న్యూస్జగ్గయ్యపేట పట్టణంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు పెనుగంచిప్రోలు లో ఈ నెల 18 పసుపు - కుంకుమ సమర్పించే ప్రభ బండల కార్యక్రమంలో వైసీపీ టీడీపీ మధ్య జరిగిన ఘర్షణ లో వైసిపి కార్యకర్తలను అక్రమంగా అరెస్టయినా నేపథ్యంలో విచారణ నిమిత్తం బందర్ సబ్ జైలు నుంచి పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ కి తీసుకురాగా వైద్య పరీక్షలు నిమిత్తం జగ్గయ్యపేట స్థానిక ప్రభుత్వా హాస్పిటల్ తీసుకువచ్చారు, విషయం తెలుసుకొన్న నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు శనివారం హాస్పటల్ కి వెళ్లి వారిని పరామర్శించి, అధైర్యపడవద్దు ధైర్యంగా ఉండమని చెప్పారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది పసుపులేటి శ్రీనివాసరావు, శివరాత్రి పృథ్వి రాజ్, పట్టణ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గమ్మ, శ్రీ మాణిక్యాంబ అమ్మవార్ల జాతర మహోత్సవాలు



ఎలమంచిలి, మార్చి 29,, మనం న్యూస్ఎలమంచిలి మండలం దొడ్డిపట్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ శ్రీ మాణిక్యంబ అమ్మవార్ల జాతర మహోత్సవాలు సందర్భంగా ఉగాది ఉత్సవాలు ఈనెల 30వ తేదీ నుంచి ఏప్రిల్ మూడో తేదీ వరకు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.. బాణాసంచా కాల్పులు, మేళతాళాలతో అమ్మవారి ఉత్సవాలు జరగనున్నాయని తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవార్లుగా ప్రసిద్ధికెక్కిన శ్రీ కనకదుర్గమ్మ శ్రీ మాణిక్యాంబ అమ్మవార్ల జాతర మహోత్సవాలకు వచ్చిన బంధువులు తో ఊరంతా సందడి నెలకొంది. ఏప్రిల్ మూడో తేదీన సాయంత్రం అమ్మవారు జాతర మహోత్సవాలు పురస్కరించుకొని భారీ అన్న సమారాధన నిర్వహించినట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.

తెలుగును , సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి

విజ్ఞాన్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి

జగ్గయ్యపేట మార్చి 29 మనం న్యూస్తెలుగు సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి అన్నారు.శ్రీ విశ్వవాసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక విజ్ఞాన్ హై స్కూల్ లో ఉగాదివేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ శ్రీమతి తన్నీరు సుధారాణి మాట్లాడుతూ అమ్మ నేర్పిన కమ్మనైన తెలుగును , సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు ఆచరిస్తూ భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు . ఉగాది రోజున చేసే షడ్రుచుల పచ్చడి మానవ జీవితాలలో కష్ట సుఖాలకు , ఎత్తు పల్లాలకు తార్కాణంగా భావించి , వాటిని అధిగమించి జీవితంలో అత్యున్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు . తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా , ఉగాదికి ప్రతీకగా నిలిచే ఉగాది పచ్చడి , గణపతి , లక్ష్మీదేవి పూజ , మామిడి తోరణాలు , పాఠశాల వాతావరణం పండుగను తలపించింది.

రీ సర్వే తో సమస్యలు పరిష్కారం

ఆర్ డి ఓ కే మాధవి

కాట్రేనికోన మార్చి 29 మనం న్యూస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని అమలాపురం ఆర్డీవో కె మాధవి పేర్కొన్నారు.కాట్రేనికోన మండల పరిదిలో ఉప్పుడి గ్రామ సర్పంచ్ రంబాల రమేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి ఆర్డీవో మాధవి మాట్లాడుతూ రైతులకు పలు సమస్యలు అధికంగా ఉన్నాయని,వాటి పరిష్కారానికి భూసర్వే ఎంతో ఉపయోగ పడతుందన్నారు. రైతులందరు సర్వే సిబ్బంది కొలతలు వేసే రోజు పొలాలకు వెళ్లి తమ వద్ద ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు,లింక్ డ్యాక్మెంట్లు, అధికారులకు చూపించాలన్నారు.ఎన్నో ఏళ్ల నుంచి భూసర్వే లేక రైతుల భూములు రికార్డులో నమోదు కాక పోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు.వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరిత గతిన సర్వే పూర్తి చేయిస్తామన్నారు.గ్రామంలో ఉన్న వివిధ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా ఆర్డీవో స్పందించారు,అనంతరం కాట్రేనికోన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి, వైద్య సిబ్బందిని ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలపై ఆరా తీశారు, అనంతరం కాట్రేనికోన జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేశారు నాణ్యత విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు,ఈ కార్యక్రమలలోమత్స్య శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు డిసీ కమిటీ చైర్మన్ ఆకాశం శ్రీనివాస్,తహసీల్దార్ పి సునీల్ కుమార్,డిప్యూటీ తహసీల్దార్ జగదీష్, ఉప సర్పంచ్ తాళ్ల సూర్యనారాయణ ఎంపిటిసి ర్యాలీ వీరబాబు,నాయకులు బండారు ఏసుబాబు,రంబాల దొరబాబు మాగపు పట్టాభి, ర్యాలీ బద్రి , జొన్నాడ రాజారావు,ఆర్ఐ జి సత్యవేణి పంచాయతీ కార్యదర్శి భాగయ్య ,గ్రామ రెవెన్యూ అధికారులు తాడి జగదీష్, గిడ్డి వేంకటేశ్వర రావు, గ్రామస్తులు తదితరులున్నారు.

24 గంటలు లోపులో విద్యార్థులజాడ కనిపెట్టాం

ఎస్పీ కృష్ణా రావు అమలాపురం మార్చి 29 మనం ప్రతినిధి ఈనెల 24 వ తేదీరాత్రి 9 గంటలకు ఆలమూరు మండలంలోని కండ్రిగ పేటకు చెందిన 12 నుండి 14 సంవత్సరంలో వయస్సు గల ఆరుగురు మైనర్లు ఎవరికీ చెప్పకుండా ఇంటిలో నుంచి వెళ్ళిపోయిన ఘటనలో 24 గంటల్లోపే వారిని వెతికి పట్టుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ కృష్ణారావు తెలిపారు.అమలాపురం పట్టణంలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సరిగా స్కూల్ కి వెళ్లడం లేదని తల్లిదండ్రులు మందలించడంతో వారు ఎవరు కి చెప్పకుండా వారు ఇంటిలోంచి వెళ్ళిపోయారనిఆలమూరు పోలీస్ స్టేషన్ లతల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారన్నారు.ఈ కేస్ పై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలను నియమించింగ్ మైనర్ల వివరాలు క్లుప్తంగా సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేసి, సీసీటీవీ కెమెరాలు క్షుణ్ణంగా పరిశీలించి కొంతమేర క్లూస్ ను సేకరించినట్లు ఎస్పీ తెలిపారు.కేసు రిపోర్ట్ అయ్యి 24 గంటలు గడవకుండా కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ డి పి ఓ కొత్తపేట, సిఐ రావులపాలెం రూరల్, సిఐ పి. గన్నవరం, సిఐ రాజోలు, ఎస్ఐ ఆలమూరు, ఎస్సై పి గన్నవరం, ఎస్సై అంబాజీపేట మరియు ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ, డి ఎస్ పి అభినందించారు..

విద్యార్థి దశలో యువతకు స్వీయరక్షణ అవసరం

జశ్వంత్ యాదవ్

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి.

రావులపాలెం మార్చి 28 మనం న్యూస్. విద్యార్థి దశలో ఉన్న యువతకు స్వీయరక్షణ ఎంతో అవసరం అని కొత్తపేట లీగల్ సర్వీసెస్ అథారిటీ, ప్రిన్సిపిల్ జూనియర్ సివిల్ జడ్జి జశ్వంత్ యాదవ్ అన్నారు. మండలపరిధి పొడగట్లపల్లి జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల లో వేజ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ పోతుమూడి శేషారత్నం అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు లో ముఖ్య అతిథులుగా కొత్తపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జశ్వంత్ యాదవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫర్ సెక్ష్వల్ అఫెన్సెస్ యాక్టు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కు ప్రభుత్వం ఎప్పటికప్పుడు అనేక చట్టాలు చేస్తుందని వాటిలో ఫోక్సో యాక్టు అత్యంత కీలకమైనదని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అనేక సంఘటనలు ఎంతో బాధాకరమని అటువంటివి పునరావృతం కాకుండా మనమందరం కృషి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశలో ఉన్న యువతకు స్వీయ రక్షణ ఎంతో అవసరమని వారు తమ దృష్టిని చదువుపై కేంద్రీకరించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఉద్బోధించారు. తాత్కాలిక ఆకర్షణకు లోను కాకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని తద్వారా తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రస్తుత టెక్నాలజీ వినియోగంలో యువత అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు సంప్రదించవలసిన టోల్ ఫ్రీ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వీటిని వినియోగించాలని తెలియజేశారు. ఈసందర్భంగా వుయ్ లీడ్ ఉమన్ ఎన్ ఫర్మెంట్ పోష్టరును జడ్జి జశ్వంత్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సీనియర్ న్యాయవాదులు అల్లు భాస్కర్, ఎటి ప్రభాకర్, నిట్ల వాసు, కోటిపల్లి రామారావు, ఎంఈఓ ఆర్ నాగకుమార్, ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ, పాఠశాల ఎస్ఎమ్ సి చైర్మన్ జాలాది సహదేవుడు, పోలీసు శాఖ, మహిళా పోలీసులు, పాత్రికేయులు గోపిశెట్టి రామచంద్రుడు గ్రామ పెద్దలు మెర్ల సత్యం, కర్రి నాగరాజు, ఓ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వై రోహిత్, పి హాసిని, అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వసతి గృహాలలో సీసీ కెమెరాలు

ఏర్పాటు, మౌలిక వసతులు మరమ్మత్తులు పూర్తి చెయ్యాలి

రానున్న విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఆయా పనులు పూర్తి కావాలి

ప్రతి వసతి గృహానికి ఒక ప్రత్యేక అధికారినీ నియమించి పర్యవేక్షణా బాధ్యత అప్పగించాలి

కలెక్టర్ పి ప్రశాంతి

రాజమండ్రి మార్చి 29 మనం ప్రతినిధి సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విషయంలో హేతుబద్ధీకరణ కలిగి ఉండాలని, మౌలిక వసతులు కల్పించే విధానంలో కార్పొరేట్ సామాజిక బాధ్యతగా చేపట్టిన పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టరు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, త్వరలో ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం నాటికి సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలను హేతుబద్ధీకరణ విధానంలో అభివృద్ధి చేయాలని కోరారు. సామాజిక బాధ్యత వహించే విధానంలో భద్రత కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు . ఉపాధి హామీ పథకం కింద కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న విద్యా సంవత్సరం నాటికి ఆయా పనులు పూర్తి చేయాలని తెలియ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించే పథకాలు లబ్దిదారులకు అందించే క్రమంలో బిసి కార్పొరేషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ స్థానికంగా అందుబాటులో లేకపోవడం వల్ల ఆయా కార్యక్రమాల అమలు చేయడం పై తూర్పు గోదావరి జిల్లా పరిధిలో సాంఘిక సంక్షేమ అధికారి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని, అందుకోసం నెలవారి ప్రగతి నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. బిసి ఎస్సీ ఎస్టీ ల విద్యార్థులు , నిరుద్యోగ యువత కోసం డీఎస్సీ కోచింగ్ పై కళాశాల స్థాయి లో అవగాహన కల్పించాలని కోరారు. భూపతి రాజుపాలెం సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఖాళీ స్థలంలో ఎస్సీ లబ్ధిదారులకు చెట్లు పెంపకానికి, తద్వారా ఆదాయం సమకూర్చే క్రమములో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బడిబయట పిల్లలను గుర్తించి రాబోయే విద్యా సంవత్సరంలో తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందు కోసం జిల్లా విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ అధికారి తో సమన్వయం చేసుకోవాలన్నారు. నియోజక వర్గాల పరిధిలో డా బి ఆర్ అంబేద్కర్ భవాన్ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని, ఇందు కోసం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో తగిన భూములను గుర్తించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి హాస్టల్స్ , వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య హేతుబద్ధత కలిగి ఉండేలా తక్కువ విద్యార్థులు ఉన్న వసతి గృహాలతో అనుసంధానం చేపట్టే కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. సామాజిక బాధ్యత కింద కంపెనీలు, వ్యక్తుల నుంచి సేకరించే నిధులతో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అదే విధంగా మరమ్మత్తులు చేపట్టి పూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ కోసం ఒకొక్క వసతి గృహానికి ఒక ప్రత్యేక అధికారినీ నియమించుకుని పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ ఎస్ శోభారాణి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక లు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ కార్యకర్తలను సన్మానించిన ఎమ్మెల్యే సత్యానందరావు



రావులపాలెం మార్చి 29 మనం న్యూస్. కొత్తపేట మండలం వాడపాలెం లో గల ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ కార్యకర్తలను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతీ మండలం నుండి సీనియర్ నాయకులను గుర్తించి వారి సేవలను కొనియాడారు. ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామానికి చెందిన మజ్జి సూరిబాబు గత మూడు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలందించారని, ముఖ్యంగా వైద్యానికి సంబంధించి ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్య పరిరక్షణకు పాటుపడ్డారని ఎమ్మెల్యే తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డపునేని త్రినాథ్ ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామ సర్పంచ్ గా పని చేసి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. ఆలమూరు గ్రామంలో పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని పార్టీకి ఎన్నో సేవలు అందించిన కుడుపూడి చిన్న పాపారావు ఎన్నో సేవలు అందించారన్నారు. రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన యార్లగడ్డ చిన్న తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాలుపంచుకున్నారని పార్టీకి సేవలు అందిస్తున్నారని తెలిపారు. రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మేటి రాఘవులు పార్టీ కార్యక్రమాలలో ముందుండేవారని చెప్పారు. అల్లూరి పెద కృష్ణంరాజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి సోదరుడు సత్తిరాజు తో కలిసి పొడగట్లపల్లి గ్రామంలో పార్టీకి అంకితభావంతో పని చేశారుని నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టిన చురుగ్గా పాల్గొని ఇప్పటికీ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కొత్తపేట మండలం అవిడి గ్రామానికి చెందిన తోరం త్రిమూర్తులు పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉంటూ పార్టీని ముందుండి నడిపించారని పార్టీని పట్టిషటం చేయడంలో నాలుగు దశాబ్దాలుగా తన వంతు పాత్ర పోషించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన గొలకోటి సుబ్బారావు ఆది నుంచీ తెలుగుదేశం పార్టీలో చురుకైన నేతగా గుర్తింపు పొందారని కొత్తపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పనిచేశారని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి సేవలు అందించిన వీరిని సన్మానించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

నల్లజర్ల శ్రీ చైతన్య లో ఘనంగా స్నాతకోత్సవము

ఉత్తీర్ణులకు పట్టా ప్రధానం చేసిన విద్యాశాఖఅధికారి భగవతి దేవి. అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు.

నల్లజర్ల, మార్చి 29 మనం న్యూస్స్థానిక శ్రీ చైతన్య స్కూల్ నందు పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించింది. ప్రాథమిక విద్య నుండీ హైస్కూల్ విద్యకు వెళ్లే విద్యార్థులకు మరియు అండర్ కిండర్ గార్డెన్(యూ.కె.జి) నుండి ఒకటవ తరగతి విద్యను అభ్యసించడానికి వెళ్లే చిన్నారులకు ప్రత్యేకంగా స్నాతకొత్సవము నిర్వహించారు. విద్యార్థులు చదివిన తరగతిలో ఉత్తీర్ణత సాధించినట్లుగా అర్హతపత్రాలను నల్లజర్ల మండల విద్యాశాఖఅధికారి భగవతి దేవి చేతులమీదుగా పట్టా ప్రధానం చేశారు.విద్యార్థులు తరగతి గదిలో క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తున్న విధానమును మరియు సహ విద్యార్థులతో మెలిగిన కొన్ని సందర్భాలను సంస్థల ప్రి ప్రైమరీ కో ఆర్డినటర్ షమ్మీ భేగం కళ్ళకు కట్టినట్లుగా విచ్చేసిన తల్లిదండ్రులకు వర్ణించారు.వాస్తవిక పోటీ ప్రపంచంలో తమ పిల్లలు ఏరంగంలోనైనా అందివేసిన చేయగా మార్చడానికి వీలుగా విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించడానికి స్నాతకోత్సవము నిర్వహిస్తున్నామని సంస్థల హై స్కూల్ కో ఆర్డినేటర్ రామారావు అన్నారు. స్నాతకోత్సవం గౌన్ ధరించిన విద్యార్థులను చూసి తల్లిదండ్రులు ఆనంద పరవశ్యమయ్యారు.ఈ సందర్భంగా డిగ్రీ పట్టా తీసుకొని వాస్తవ ప్రపంచంలో ఉద్యోగ ప్రయత్నం చేయాల్సిన పరిస్థితులను కళ్ళకు కట్టినట్లుగా సంస్థల ప్రైమరీ కో-ఆర్డినేటర్ కవిత రాజేశ్వరి వివరించారు. శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు మరియు ఎటువంటి పోటీపరీక్షలనైనా దృఢంగా ఎదుర్కొని విజయం సాధించేందుకు శ్రీ చైతన్య విద్యా విదానం రూపొందిందని సంస్థల రీజినల్ ఇంచార్జి ఉదయ్ అన్నారు. తల్లిదండ్రులకు తమపిల్లలు చిన్ననాటినుంచి విజయాలు సాధించాలని కోరిక ఉంటుంది,ఆకోరికలకు సమాధానం ఒక్క శ్రీచైతన్య పాఠశాల అని,విద్యార్థులు నిరంతరం తమ చదువుల పట్ల పోరాట ప్రతిభను కనబర్చి శ్రద్ధగా విద్యను అభ్యసించే క్రమంలో ప్రొత్సాహం కల్పించేందుకు ఈ స్నాతకోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తాం అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్ ప్రసాద్ అన్నారు.ఈకార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డీన్ వెంకట్, ప్రైమరీ ఇంచార్జి రాణి,ప్రి ప్రైమరీ ఇంచార్జి అరుణ,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు ప్రసన్న,ప్రత్యూష,నాగేశ్వరరావు,బాబా, స్వాతి,లక్ష్మి కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న చేనేత ఎగ్జిబిషన్

- ఇప్పటి వరకు రూ. 50 లక్షల చేనేత వస్త్రాల అమ్మకాలు
- నగర ప్రజల నుంచి విశేష ఆదరణకు ధన్యవాదాలు
- చేనేతలకు ప్రభుత్వం అవసరమైన సహకారాన్ని అందిస్తున్నది.
- ఆదివారంతో ముగియనున్న చేనేత ఎగ్జిబిషన్

విజయవాడ మార్చి 29 మనం బ్యూరో చేనేత ఎగ్జిబిషన్ కు విశేష ఆదరణ లభించడం హర్షనీయమని రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు. విజయవాడ పట్టణంలోని శేషసాయి కళ్యాణమండపంలో ప్రదర్శిస్తున్న చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాల్స్ ను శనివారం అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించారని చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి మాట్లాడుతూ నగర ప్రజల ఆదరణతో ఇప్పటి వరకు రూ. 50లక్షల అమ్మకాలు జరగాయని, అందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారంతో చేనేత ఎగ్జిబిషన్ ముగియనుందని, పట్టణ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందరికీ అందుబాటు ధరలో మన్నికైన చేనేత వస్త్రాలు ఎగ్జిబిషన్ లో ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరి చీరలు మరియు డ్రెస్ మిటిరీయల్స్, చీరాల చీరలు, డ్రెస్ మెటీరీయల్స్, వెంకటగిరి, ధర్మవరం, మదనపల్లి, ఎమ్మిగనూరు, గద్వాల్, కాంచీపురం, పోచంపల్లి, చీరల స్టాల్స్, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూకాశ్మీర్, బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ లకు చెందిన 89 స్టాల్స్ ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించాలని ఆమె పిలుపునిచ్చారు. చేనేత వస్త్రాల అమ్మకాల ప్రోత్సాహకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. నేతన్నలకు ఏడాదిపాటు పని కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదన్నారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెటింగ్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు.

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

కలెక్టర్ లక్ష్మి షా

విజయవాడ మా 29 మనం ప్రతినిధి ఆత్మ విశ్వాసమే బలంగా విశ్వావసు నామ సంవత్సరంలో జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని జిల్లా ప్రగతిని విశ్వ వినువీధు లకు చాటేలా అధికారులు చేయాలని.. పేదరిక నిర్మూలనకు ఈ ఉగాది నాంది కోరుతూ జిల్లా ప్రజలకు కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు . రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేదరిక నిర్మూలన కోసం అమలు చేస్తున్న పి-4 పథకం దిగ్విజయంగా కొనసాగేందుకు ఈ ఉగాది నాంది కావాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. తెలుగువారి తొలి పండుగ ఉగాది సందర్భంగా జిల్లాలో రైతాంగం, వ్యాపార వర్గాలు, విద్య, వైద్య రంగాలు అభివృద్ధి పథంలో పయనించాలన్నారు. జిల్లా ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం సమిష్టి కృషితో జిల్లాను రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిపేందుకు ఈ ఉగాది పునాది కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసేలాపునరంకితమయ్యేందుకు జిల్లా యంత్రాంగం నూతన శక్తితో బాధ్యతలు నిర్వహించాలని కోరుకుంటు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఉద్యోగుల కు ప్రజలకు ఉగాది శుభాకాంక్షాలు తెలియజేశారు.

శ్రీ చైతన్య లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

తాపేశ్వరం,మార్చి29,మనం న్యూస్స్థానిక తాపేశ్వరం శ్రీ చైతన్య లో స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ గారి ఆధ్వరియంలో ప్రాథమిక విద్యలో అడుగుపెడుతున్న యూకేజీ విద్యార్థులకు మరియు ప్రైమరీ విద్య పూర్తి చేసుకుని హై స్కూల్ లో అడుగుపెడుతున్న విద్యార్థులందరికీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రీజినల్ ఇన్చార్జి నరేష్ విద్యార్థులు కు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్స్ అందజేసి శుభకాంక్ష లు తెలియజేశారు. స్కూల్ లో ఇటువంటి కార్యక్రమాలు చేయడం విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని మరియు వారికి కాన్ఫిడెన్స్ ను పెంపొందిస్తాయి అని హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులకు పై తరగతులలో వచ్చే ప్రోగ్రామ్స్ గురించి అవగాహన కల్పిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు మరియు విద్యార్థులు తల్లి దండ్రుల పాల్గొన్నారు.